సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, బూర్గంపాడు, అశ్వారావుపేట రూరల్

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...






శుక్రవారం 31, జనవరి 2025 8 పేజీలు





# అవినీతికి అడ్డా

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- లంచం ఇవ్వనిదే కదలని డాక్యుమెంట్స్
- అన్ని సక్రమంగా ఉన్నా ఏవో కొర్రీలు
- ఇంటి పన్నులకొరేటు ... రిజిస్ట్రేషన్లకు మరో రేటు
- అక్రమ రిజిస్ట్రేషన్లతో లక్షలు గడిస్తున్న వైనం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) - కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రిజిస్ట్రేషన్లు చేయడానికి అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా అమ్యామ్యాల కోసం ఏవేవో కొర్రీలు పెట్టడం ఈ శాఖ అధికారికి వెన్నతో పెట్టిన విద్యే. లంచం ఇవ్వనిదే ఏ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ వరకు వెళ్లపోగా, భూమి రిజిస్ట్రేషన్ చేస్తే ఓ రేటు, ఇంటి పన్నుల రిజిస్ట్రేషన్ చేస్తే మరో రేటును లంచంగా వసూలు చేస్తూ నెలరోజుల వ్యవధిలోనే సబ్ రిజిస్ట్రార్ లక్షలు గడించాడనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ఇండ్లు, భవనాలు, భూముల రిజిస్ట్రేషన్‌ను అనుసరించి క్రయ, విక్రయదారుల నుండి నేరుగా సబ్ రిజిస్ట్రార్ వసూళ్ల దందాకు తెర లేపినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం ఇలా ఉంటే, అక్రమ రిజిస్ట్రేషన్లు, తప్పుడు డాక్యుమెంట్స్, రియల్ ఎస్టేట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కూడా ఇక్కడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాల్వంచ మండలంలో అనేక భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయి. అయితే ఇటువంటి భూములను రిజిస్ట్రేషన్ చేయడానికి లక్షల్లో వసూళ్లు చేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . ఇలా ఒకటో, రెండో కాకుండా వందల డాక్యుమెంట్స్ తప్పుడు పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి డ్యూటీ ఎక్కినా నెలరోజుల్లోనే లక్షలు సొమ్ము చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే పొద్దంతా డాక్యుమెంట్ సక్రమంగా ఉన్న ఇండ్లు, భవనాలు, భూములు రిజిస్ట్రేషన్లు చేయగా, సాయంత్రం అక్రమ రిజిస్ట్రేషన్ల దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై,వసూళ్లపై " సూర్య "లో వరుస కథనాలతో మీ ముందుకు .....



# సింహాల మధ్య సివంగి

- పట్టు వదలని ఫిరంగి
- విద్యావంతురాలే పాలకురాలై
- నవతరం ప్రతినిధిగా రాగమయి దయానంద్



తల్లాడ సూర్య మేజర్ న్యూస్: ప్రశ్నించే గళాలను వినిపించకుండా గొంతు నొక్కి, కళ్ళు ఎగరేసిన వారి కళ్ళకు గంతలు కట్టి,కక్షపూరిత రాజకీయాలు చేసి,ప్రత్యర్థుల మీద వ్యక్తిగత విమర్శలు సంధించి,సామాజిక మాధ్యమాల ద్వారా అబద్ధాలు ప్రచారం చేసి,ప్రత్యర్థుల మద్దతు దారులను బెదిరించడంతో విసిగి వేసారిన సమయంలో మార్పు కోరుకున్న ప్రజలకు ఆశా కిరణంలా కనిపించింది డాక్టర్ అమ్మ.ప్రజాస్వామ్య దేశంలో సామాన్యుడికి సమస్య వస్తే గ్రామస్థాయి నాయకుడి రికమండేషన్‌తో మండల స్థాయి నాయకుడికి, అక్కడి నుంచి నియోజకవర్గ ప్రజాప్రతినిధికి చెంతకు చేరే నియంత పాలన నుంచి విముక్తి కలగాలని ఆశించిన

2లో

### పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి

# ప్రణాళికాబద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



7లో

- ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి
- జమలాపురం వద్ద అటవీ పార్క్, కాటేజ్ పనులు పూర్తి చేయాలి
- పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2లో

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్ లు, మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సింహాల మధ్య సివంగి

మొదటి పేజీ తరువాయి



ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల రూపంలో అంది వచ్చిన అవకాశం మట్టా కుటుంబం. ప్రజలకు, ప్రజా సేవకులకు మధ్య ఏర్పడిన అగాధాన్ని తగ్గించాలనే సంకల్పంతో, అధికారం కోసం మా అదృష్టాన్ని పరీక్షించుకోవడం కాదు, నియోజకవర్గ ప్రజల దురదృష్టాన్ని పారదోలటమే లక్ష్యంగా జనంలోకి వచ్చిన దంపతులు మట్టా దంపతులు. జనం ఆదరిస్తే సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా పాలన అందిస్తామని,కక్షపూరిత రాజకీయాలకు చోటి ఇవ్వమని,తమకు అవకాశం ఇస్తే అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందిస్తామని శపథం చేసి ప్రజల్లోకి వచ్చిన నాయకురాలు రాగమయి దయానంద్.ప్రత్యర్థుల ఒత్తిడిలు,ఎన్నో ఒడిదుడుకులు,మరెన్నో అవమానాలు,ఎన్నోసార్లు అవహేళనలు ఎదురైనా జనమే తమ బలమని ముందుకు సాగి ఆర్థికంగా వెనకడుగులో ఉన్న ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేసిన కుటుంబం నుంచి వచ్చి శాసనసభ ఎన్నికల బరిలో నిలిచి గెలిచిన నారీ శిరోమణి మట్టా రాగమయి దయానంద్.ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని,ఓటుకు నోటును ప్రయోగించిన, పారిశ్రామికవేత్తలు ప్రలోభాలకు గురిచేసిన ఆడది అబల కాదు సబల అని నిరూపించింది మట్టా రాగమయి.అతి స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే పదవికి దూరమైన భర్త కల ఒకవైపు, వేగుల రాజకీయం మరోవైపు ఉన్న,కరుడుగట్టిన రజాకారులను తరిమికొట్టిన చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని.. జీవితంలో వెలుగులు పూయాలంటే ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని,ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకొని సంప్రదాయ రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా శ్రేయస్సు కోసం,ప్రగతి కోసం అనునిత్యం పరితపిస్తూ అనుభవజ్ఞులైన సింహాల లాంటి ముగ్గురు మంత్రులు సహాయ సహకారాలతో శివంగిలా దూసుకుపోతూ ఏడాదిలోనే 300 కోట్ల రూపాయల అభివృద్ధిని కళ్ళ ముందు చేసి చూపిస్తున్న శాసన సభ్యురాలు రాగమయి దయానంద్.ప్రజా ప్రతినిధి అంటే మనలో ఒకడిగా ఉండాలి కానీ,మన మీద పెత్తనం చేసే పెత్తందారీగా ఉండకూడదని విద్యావంతురాలిగా తన ఆలోచనలతో కష్టమొచ్చిందని ఏ రాజకీయ ప్రత్యర్థులు సైతం కాల్ చేసిన క్షణాల్లో స్పందించి సమస్యను పరిష్కరించే నారి మట్టా రాఘమయి.అతి సామాన్యుడు సైతం అన్ని వేళలా తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం ఉన్న ఏకైక మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఎన్నికల సమయంలో తన వెంట నడిచిన అనుచరులు సైతం కొన్ని సమయాలలో అనాసక్తి చూపించిన,ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని,ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన గెలుపుకు సహకరించని వారికి సైతం ఆపదొస్తే అండగా నిలుస్తూ విద్యావంతురాలిగా ఆలోచించి సింహాల మధ్య శివంగిలా,పట్టు వదలని ఫిరంగిలా మారి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తున్న నవతరం ప్రజా ప్రతినిధి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ - ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ కానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్క్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.

### రెండు నిమిషాలు మౌనం పాటించిన అధికారులు

ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గాంధీ వర్ధంతి, అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# గాంధేయ మార్గం సమకాలిక సమకాలిన ప్రపంచానికి మార్గదర్శి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య



ఇల్లందు,సూర్య (మేజర్‌న్యూస్)- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య కళాశాల ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అధ్యాపక బృందం విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ వైచిన్నప్పయ్య మాట్లాడుతూ అహింస, శాంతి ,సత్యాగ్రహ సిద్ధాంతాలతో భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ చివరికి హింసకు జీవితాన్ని అర్పించాల్సి వచ్చిందని, గాంధీ మరణించినప్పటికీ గాంధీ నడియాడిన శాంతి సిద్ధాంతాన్ని నేడు ప్రపంచమంతా శాంతి మార్గాన్ని కోరుకుంటుందని, గాంధేయ మార్గం సమకాలిక సమకాలిన ప్రపంచానికి మార్గదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి శేఖర్ , టి రాజు, డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి, డాక్టర్ బి నాగేశ్వరావు ,పి వెంకటేశ్వర్లు ,డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, బి సరిత, టి సురేందర్, డాక్టర్ ఎం రాజు, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, టి యువ కుమార్, పి లక్ష్మణరావు, వై సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బొల్లోజు అయోధ్య





అశ్వాపురం సూర్యా మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు కొల్లు శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం టిఆర్ఎస్, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ మండల నాయకత్వంలో చురుకుగా పనిచేసే యువ నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని, పార్టీ కోసం నిరంతరం శ్రమించి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో తాపత్రపడేవాడని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి గ్రామ శాఖ మొదలుకొని మండల జిల్లా స్థాయికి పార్టీలో మంచి గుర్తింపు ఉన్న శ్రీనివాస్ రెడ్డి మనం అందరి మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన మన ముందు లేకపోయినప్పటికీ ఆయన ఆశయ సాధనలో మనందరం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమటం నరేష్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,టిఆర్ఎస్ మండల నాయకులు, జాలే రామకృష్ణారెడ్డి, నెల్లిపాక పిఎసిఎస్ వైస్ చైర్మన్, కమటం సురేష్, సిపిఐ నాయకులు దంతాల జగదీష్, దండి నగేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ పాయం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని చవిటిగూడెం తిరుమలశెట్టి ప్రసాద్ దశదిన కర్మలు కార్యక్రమంలో శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, వలబోజు మురళీ, తాడిబోయిన వెంకటేశ్వర్లు, మల్లెం కరుణ్, హర్షానాయక్, వేముల విజయ్, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంపరిధిలోని సమితి సింగారం రామాలయం గుడి వీధికి చెందిన దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి దశదినకర్మలకు ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరావు , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థి యువ గర్జన పాంప్లెట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో మాదిగ విద్యార్థి యువగర్జన పాంప్లెట్‌ను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ దేవంగి వెంకటరమణ,జేఏసీ ప్రచార కార్యదర్శి తోకల శీను, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న ప్రసన్న వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)- మండలంపరిధిలోని కూనవరం మసీద్ ఏరియా కి చెందిన వాడ విజయ్ కుమార్, మీరా కుమారిల కుమార్తె లోహిత అన్న ప్రసన్న వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబోజమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా మహిళా నాయకురాలు గణేశుల అంభోజమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ఆమెను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, సునీత దంపతుల కుమార్తె సోనీ ప్రియా, సాయికుమార్‌ల నిశ్చితార్థ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు పురుషోత్తమును పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ సమీపంలో గల 6వ వార్డుకు ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం వారి ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పురుషోత్తం త్వరగా కోలుకొని మరల పలువురికి తన ద్వారా మంచి, మంచి సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం డైరెక్టర్లు కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, వ్యామసాన్ని జనార్దన్ రావు, గోరంట్ల విజయ్, రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి వ్యాప్తి- నివారణపై అవగాహన పెంచుకోవాలి

వైద్యాధికారి కె ప్రియాంక



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కుష్టి వ్యాధి వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరూ అవగాహన పెంచుకోవాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే ప్రియాంక పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం- వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ కు సంబంధించిన వివరాలను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. శరీరంపై స్పర్శ, నొప్పి లేని రాగి రంగు కలిగిన మచ్చలు ఉంటే ప్రభుత్వ వైద్యులను సంప్రదించి వైద్యుల సలహాలు మేరకు ఔషధాలను వినియోగించి పూర్తిగా నిర్మూలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావ, ప్రేమలత, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### కాంగ్రెస్ కు కనువిప్పు కలగాలని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి పత్రం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలు ఇచ్చి వంద రోజులు పూర్తి చేస్తానని మాట ఇచ్చి గెలుపొందిన తర్వాత ఇచ్చిన మాట తప్పి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా పరిషత్ మాజీ స్టాండింగ్ కమిటీ మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఆదేశాల మేరకు బస్టాండ్ సెంటర్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించిన రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా 420 రోజులు గడుస్తున్న కూడా ఇంతవరకు అమలు చేయకపోవడంతో, గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరావు, మాజీ వైస్ ఎంపిపి నరుకుల్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, టౌన్ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, మాజీ సర్పంచ్లు పూసం వెంకటేశ్వర్లు, పొంర్ల అంజనరావు, భూపతి రమేష్, కోదుమూరి జనార్దన్, నరుకుల్ల అప్పాజీ, యువజన నాయకులు బడికల శ్రవణ్ కుమార్, తలారి నాగరాజు, సయ్యద్ బాద్షా, కళ్లెం వెంకటేశ్వర్లు, గద్దల విజయ్, జంపుల రాంబాబు, సయ్యద్ యాకుబ్, కొండ్రు రాజు, పోతురాజు రాజా, దాసరి వెంకటేష్, యలమందల కిట్టు, కుంచపు కన్నయ్య, మల్లెం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ బాలు, జానకి రాములు, అంచ శ్రీను, నందునూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### షేక్ యాకుబ్ షావలి, వేముల గురునాథం డిమాండ్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని టియుసిఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, ఇల్లందు బ్రాంచి అధ్యక్షులు, నాయిని కృష్ణ, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకుబ్ బు షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకుషావలి కి అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్సు ,129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని, పట్టణాలను శుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారన్నారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయిన నేటి కాలంలో మున్సిపల్ కార్మికులు అపరిశుభ్రమైన ప్రాంతాలలో పని చేస్తూ రోగాల బారిన పడి అనేకమంది చనిపోతున్నారని తెలిపారు. పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు ఒకే రకమైన పని చేస్తే వారి వేతనాలలో కూడా వ్యత్యాసం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు, సిహెచ్ కుమార్, భూలక్ష్మి, జిల్లా నాయకులు బోయపోతుల వెంకటేశ్వర్లు, డి వీరస్వామి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 వార్డుల కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం





### సన్మానంతో మరింత బాధ్యత పెరుగుతుంది

### పదవి ఉన్నా, లేకపోయినా సిపిఐ ప్రజా ప్రతినిధులు ప్రజల కోసమే పని చేస్తారు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** పదవీ విరమణ ఆత్మీయ సన్మానం అనేది మరింత బాధ్యత పెంచుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. ఉన్నందాసు గడ్డలో శాఖ 1 ,శాఖ 2 ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఆత్మీయ పదవి విరమణ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ ప్రజా ప్రతినిధులకు పదవులతో సంబంధం లేదని, పదవి ఉన్నా ,లేకున్నా ప్రజల మధ్యనే ఉండి ప్రజల కోసమే కొట్లాడుతూ నిరంతరం పనిచేస్తుంటారని విరమణ అనేది ఉండదని ప్రజా సమస్యలు ఉన్నంతవరకు సిపిఐ ప్రజాప్రతినిధులు పనిచేస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు. 10, 11 వార్డుల కౌన్సిలర్లుగా అనునిత్యం ప్రజల్లో ఉండి, మీ ఆదరాభిమానాన్ని పొందడం మీరు సిపిఐని వరుసగా మూడుసార్లు ఆదరించడం ,గర్వించదగ్గ విషయమని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా సిపిఐని ఆదరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విరు ప్రజాప్రతినిధులుగా మన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో వారి శక్తి వంచన మేరకు కృషి చేశారని తెలిపారు. ఇంకా చేయవలసిన ప్రజా కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని ,వాటి సమస్య సాధన కోసం ప్రజలు నిరంతరం నాయకత్వ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు .అనంతరం బస్తీ వాసులు, స్నేహితులు 10 వార్డు కౌన్సిలర్ దంపతులు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, 11 వార్డు కౌన్సిలర్ దంపతులు భూక్య శ్రీనివాస్ దేవిల ను సాబీర్ పాష చేతుల మీదుగా శాలువాతో ,పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉన్నం దాస్ గడ్డ శాఖ వన్ కార్యదర్శి సూరిమేని జనార్ధన్ ఉన్నం దాస్ గడ్డ 2 శాఖ కార్యదర్శి ఎస్కే జలీల్, సహాయ కార్యదర్శులు బానోత్ చందర్, గుగులోతు శంకర్, తోగరు నరేందర్, భూక్య మహేష్ లు ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పల్లబోతు సాయి ,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నాయకురాలు రత్నకుమారి ,షాహీన్, విజయలక్ష్మి ,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం, రసూల్ దిలీప్, బానోత్ శ్రీనివాస్ నాయక్ ,సిపిఐ సీనియర్ నాయకులు కడారి మల్లేష్, కట్ల సత్యనారాయణ ,ఆది మల్లయ్య ,ఎస్కే నాగుల్ మీరా, సలీం, పూర్ణ, హరి, మహిళలు భూనోత్ జానకి, కమల ,కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన దోసపాటి



**అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని తురుములగూడెం తండా గ్రామంలో గురువారం అశ్వాపురం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్ మాతృమూర్తి భూక్య వాలి దశదిన కార్యక్రమానికి ఎస్కేటి గ్రూప్స్ అధినేత దోసపాటి పిచ్చేశ్వరరావు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పివిఎల్ సర్పయ్య,జివి రావు, బాదావత్ సీతారాములు, సున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి








## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు, విద్యార్థినీ,విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజుముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. వాహనదారులందరూ హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు.వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లుఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందన్నారు.ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు.ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం, జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్, పట్టణ సీఐలు కరుణాకర్, రమేష్,శివ ప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా రవాణాధికారి వెంకట రమణలు, సుమారు 2000 మంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుపేదలకు అందని ద్రాక్షేనా..?

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,రాష్ట్ర అటవీశాఖ చైర్మన్, పొదెం వీరయ్య చొరవ చూపాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ నిజమైన పేదలకు అందని ద్రాక్షలా మిగిలిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు అన్నారు.పట్టణపరిధిలోని ఏఎంసి కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటదని, ఇండ్లు లేని పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని నిజమైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంతమంది పేదలకు ఎక్కడ ఇచ్చారో చూపించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అర్హులు కానీ వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆయన ప్రభుత్వము పై ధ్వజమెత్తారు. గత 15 సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉండే పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందకుండా చేశారని, ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో డ బల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని పేదలు కాంగ్రెస్ ప్రభుత్వములోనైనా సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎంతో ఆశపడ్డారు. కొంత మంది దళారులు పేదల సొంతింటి కలను సొమ్ము చేసుకుంటూ తమ సామాజిక వర్గానికి ఇచ్చుకుంటూ రాజకీయ బలంతో మేమే నాయకులం మేము చెప్పిందే వేదం అని అందరూ నాయకత్వం వహించే పెద్దలు ఇష్టానుసారం గా వ్యహరిస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలు ఇంటి అద్దె నెలకి రూ 4000 లు అద్దె కట్టలేక జీవిస్తున్న వారు చాలా మంది ఉన్నారని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన పేదలకు ఇచ్చే విధంగా రెవిన్యూ అధికారులు ఎమ్మార్వో,ఆర్ఐ చొరవ తీసుకోవాలనికోరారు.స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ పోదెం వీరయ్య న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని, యుద్ధ ప్రాతిపదిగిన ఇప్పించాలని ఆయన కోరారు.ఈ సమావేశం లో ప్రమీల, రాజు, మేరీ ,బర్ల రామకృష్ణ, దాసరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారి ఆదినారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను త్వరగతిగా పూర్తిచేసి పట్టణంలో వెలుగులు నింపాలని ఆయన అన్నారు. పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కాంట్రాక్టర్ జాగ్రత్తలుహించాలని పనులలో నాణ్యత కొరవడితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

### మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన




**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్ ఇంచార్జ్, మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ అసమర్థతను ఎండగడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సూచన మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తూ తెలంగాణ ప్రజల జరుగుతున్న అన్యాయం పట్ల బి ఆర్ ఎస్ నాయకులు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం చేపట్టి 420 రోజులు అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. ప్రజలను మాయ చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అరకొర హామీలను పూర్తి చేసి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. వంద రోజులలో హామీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వం ఏడాది అయినా సమస్యలు పరిష్కరి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యం ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీరైతుబంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజవర్గ నాయకులు దారా యుగంధర్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకుల అబ్దుల్ జిన్నా, భోజన విభాగ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శీను, మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం, ఉయ్యాల లక్ష్మీనారాయణ, తాళ్ల వెంకటేశ్వరరావు, నాగరాజు, రెడ్డి మళ్ళ నాగయ్య, శ్రీరాముల చక్రధర్, ఎలమంచి చంద్రశేఖర్, దొడ్డాకుల రామకృష్ణ, సునీల్, రత్నాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# డెస్టినీఇ 125 బైక్‌ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాచలం చర్ల రోడ్‌లో ఉన్న శ్రీరామ్ హీరో షోరూంలో నూతనంగా పే స్లిప్ట్ మోడల్ డెస్టిన్ ఐ 125 బైక్ ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా ప్రారంభించారు.అనంతరం, ఎమ్మెల్యే మాట్లాడుతూ, హీరో హెూండా షోరూం ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉండే బైక్ లు భద్రాచలంలో అందుబాటులో ఉంచుతున్న శ్రీరామ్ హీరో హెూండా షోరూం భవిష్యత్తులో వ్యాపారంలో మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరో హెూండా షోరూం అధినేత భరత్ బాబు సేల్స్ మేనేజర్ రుత్విక్, షోరూమ్ మేనేజర్ శ్రీరాం, ఫణి కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, షో రూమ్ స్టాప్ మరియు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ప్రచారంలో నిమగ్నమైన ఖాజా గౌస్ మోహినుద్దీన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఢిల్లీ అసెంబ్లీ సుల్తాన్ పూర్ మజ్రా ఏరియా కో అబ్జర్వర్ గా ఇటీవల ఏఐసీసీ నేతలచే నియమింపబడ్డ ఇల్లందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టి పిసిసి ఉపాధ్యక్షులు మొహమ్మద్ కాజా గౌస్ మొయినుద్దీన్ మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకొని బుధవారం ఉదయం నుండి ఢిల్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత్, జాతీయ కోఆర్డినేటర్ జావీద్ అన్సారి తో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాడవాడల తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో కష్టపడతారని, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నదని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుటుంబాన్ని తలుచుకొని వారే లేరని, పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల
# ముగింపు సభలో ప్రమాద రహిత డ్రైవర్లకు ఘన సన్మానం










**ఖమ్మం (సూర్య బ్యూరో)**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, ఈరోజు రీజనల్ ముగింపు కార్యక్రమం, ఖమ్మం నూతన బస్టాండ్ లో గల కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.టి. ఓ ఖమ్మం ,. వెంకట రమణ ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాసులు పాల్గొన్నారు. రీజియన్ స్థాయిలో ముగ్గురు ప్రమాద రహిత డ్రైవర్లను ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రదమ స్థానంలో ఖమ్మం డిపో నుండి బి. రాములు, (ప్రమాధ రహిత సర్వీస్ - 28సం" 04 నెలలు )ద్వితీయ స్థానంలో ఖమ్మం డిపో నుండి డి.ఆంథోనీ (ప్రమాధ రహిత సర్వీస్ - 28 సం" 04 నెలలు )తృతీయ స్థానం లో మణుగూరు డిపో నుండి వి వెంకటేశ్వర్లు (ప్రమాధ రహిత సర్వీస్- 27 సం" 05 నెలలు ) లను డి.టి. ఓ, ఏ .సి.పి చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు .డిపో స్థాయిలో ప్రతి డిపో నుండి ముగ్గురు చొప్పున, ప్రమాదరహిత డ్రైవర్లను మొత్తం 21 మంది డ్రైవర్లను సన్మానం చేయటం జరిగినది. ఈ సందర్భంగా డి.టి. ఓ మాట్లాడుతూ ప్రమాదాలలో అతి తక్కువ శాతం తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీలో మాత్రమే ఉన్నాయని అన్నారు. ఏ సీజన్ లో అయినా కష్టపడి డ్రైవర్లు బస్సులు ఆపరేట్ చేస్తున్నారని, అన్నారు. ఏసిపి






శ్రీనివాసులు మాట్లాడుతూ బస్సులు నడిపేటప్పుడు చాలా ఏకాగ్రతతో నడపాలని అన్నారు. గుర్తింపు పొందే స్థాయిలో ప్రమాద రహిత సర్వీస్ ను కలిగి ఉన్నందుకు పేరుపేరునా అభినందించారు. స్టార్ట్ ఎర్లి - డ్రైవ్ స్లోలీ-రిచ్ సేఫ్లీ అనే నినాదాన్ని, అందరూ పాటించి, సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణీకులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఖమ్మం రీజనల్ మేనేజర్ శ్రీ. సరిరామ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) జీ.ఎన్ పవిత్ర, డిపో మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్ అధికసంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డికి డాక్టరేట్



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హిస్టరీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ ప్రిన్సిపల్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న మందడి రవీంద్రారెడ్డికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ విషయాన్ని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఒక ప్రకటన లో విడుదల చేసింది. "ఆయిల్ సీడ్స్ కల్టివేషన్ ఇన్ హైదరాబాద్ స్టేట్ ఇన్ ఎనలిటికల్ స్టడీ ఫ్రమ్ 1911-1948 సిఇ అనే అంశంపై పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని సార్వత్రిక విశ్వ విద్యాలయం చరిత్ర విభాగం సోషల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. దయాకర్ పర్యవేక్షణలో సమర్పించినందుకు ఈ డాక్టరేట్ డిగ్రీని ప్రకటించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది డాక్టర్ రవీంద్రారెడ్డి ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి అరుణ, తెలుగు అధ్యాపకురాలు ఇందిర, కామర్స్ అధ్యాపకురాలు డా. పి సుజాత అధ్యాపకులు షేక్.అఫ్రోజ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ప్రమాదంలో యువకులకు గాయాలు...





**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**
చింతకాని మండల పరిధిలో నాగలవంచ వద్ద బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిహెచ్ సంతోష్ బాలు బాలసాయి చింతల నిఖిల్ సాయికుమార్ లు బస్సు ను తప్పించబోయి ప్రమాదవశాత్తు బొలెరోలకు వాహనాన్ని ఢీకొనగా సంతోష్ కు కుడికాలు విరిగిపోయింది. మిగతా ఇద్దరు కు స్వల్ప గాయాలయ్యాయి 108 వాహనం ద్వారా ప్రథమ చికిత్స అందిస్తూ ఈఎంటి కోట భానుసహన్ పైలెట్ చక్రవర్తి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## అప్పయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి
# నివాళులర్పించిన మాజీ యం పీ పీ బీరవల్లి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 30 :**
పట్టణ పరిది లోని అంబేద్కర్ నగర్ కు చెందిన కోటా అప్పయ్య ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా గురువారం అప్పయ్య దస దిన కర్మ లో కల్లూరు మాజీ యం పీ పీ బీరవల్లి రఘు అప్పయ్య నివాస గృహనికి వెళ్ళి అప్పయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ , పాత్రికేయ మిత్రులు ఉబ్బన బాబూరావు, కోటా పుల్లయ్య ,కోటా సబస్టిన్,వెంకటేశ్వరరావు,అమర్లపూడి నాగరాజు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి జాతి పీత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీ యుడికి గురువారం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘన నివాళులు అర్పించినరు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, మండలం, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బొడ్డు నరేష్‌ను సన్మానించిన బిజెపి నాయకులు....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారు ఎంపిక చేసిన తెలంగాణ ఉద్యమ గాన కోకిల రాష్ట్ర స్థాయి అవార్డ్ కి ఎన్నికైన చింతకాని మండలం, బొప్పారం గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ ని చింతకాని మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలోఘనంగా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీ పాటలు ద్వారా యువకులని సమాజ సేవ కోసం, దేశం కోసం మోటివేట్ చేసేలా ఉండాలని మీకు ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుందం అనంత రెడ్డి అనగాని రామారావు ఇమ్మడి సత్యనారాయణ చిర్ర నాగరాజు చింతల తాతారావు యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి బక్క సత్యమూర్తి చింతాల నరేష్ పోతురాజు వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 31 జనవరి 2025

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు......

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి

-ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి

-జమలాపురం వద్ద అటవీ పార్క్, కాటేజి పనులు పూర్తి చేయాలి

-పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పర్యాటక ప్రాంతం వద్ద టాయిలెట్స్ శుభ్రంగా మెయింటేన్ చేయాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలో ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నిర్మాణ పనులకు ప్రజలతో చర్చించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోప్ వే కు 500 కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ ఏరియాను గుర్తించాలని అన్నారు.ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

-నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబం ధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూ ములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షిం చాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూ ముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అంది ంచాలని కలెక్టర్ తెలిపారు.పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్దీ భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగం లోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి ....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

-టీ-ప్రైడ్ ద్వారా 10 యూనిట్ల ఏర్పాటుకు 33 లక్షల 39 వేల పెట్టుబడి సబ్సిడీ

-జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన , టిజి ఐపాస్, టి - ప్రైడ్ పై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు 33 లక్షల 39 వేల 282 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు, పాల్గొన్నారు.

# గాయాల పాలైన మూగ జీవి ఆంబోతుకు చికిత్స



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండల కేంద్రంలో తిరిగే రామచంద్రరావు పంచాయతీకి చెందిన ఆంబోతుకు పసు వైద్యులు చికిత్స అందించారు. పెనుబల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వయోభారంతో ఉన్న ఆంబోతు గాయాలతో లేవ లేని స్థితిలో పడి ఉంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బుక్కా కృష్ణవేణి ఘటన స్థలానికి చేరుకుని వెటర్నరీ హాస్పిటల్ కి సమాచారం అందించారు. వెటర్నరీ డాక్టర్ సృజన ఆంబోతు కి చికిత్స అందించారు. పశు వైద్య శాల సిబ్బంది వాసు, పి. సురేష్, జామిల్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అంబులెన్స్ డ్రైవర్ పాష, పాపారావు, మహేందర్, 108సిబ్బంది స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు.

# 420 మాటల కాదు హామీలు అమలు చేయాలి..

- అమలు గాని హామీలతో నిలువునా మోసం, -గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళి..
- బిఆర్ఎస్ నాయకురాలు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని గాంధీ విగ్రహానికి వినతి

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-

కాంగ్రెస్ పార్టీ 420 మాటలు బంద్ చేసి హామీలు అమలు చేయాలని, అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బిఆర్ఎస్ నాయకురాలు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు సూపర్ బజార్ సెంటర్ లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా మోసం చేయడాన్ని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను ఇచ్చిందని, అందులో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ ప్రశ్నించిన ప్రజలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ





కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని గాంధీని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, అనుదీప్, హుస్సేన్, మాధవిలత, శివ, మైనుద్దీన్, ఖాజా, షరీఫ్, షమ్మీ, మోరే చాణిక్య, శ్రీకాంత్, పూర్ణ చందర్ రావు, సిందు తపస్వి, అక్బర్, ఐలయ్య, జాహీద్, పీటర్, రాజేష్, సూర్య నారాయణ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సంసిద్ధులు కండి

-మంత్రి పొంగులేటి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -

అతి త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులు కావాలని కష్టపడి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తమను మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సూచించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ మినిస్టర్స్ కాలనీలో గురువారం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పూల బొకేలతో సాలువల తో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పొంగులేటి మాట్లాడుతూ గతంలో లాగా ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్ లో ఏ విధంగా కష్టపడి పని చేశారో ఆ విధం గా పనిచేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థలలో అత్యధిక పంచా యతీలలో కాంగ్రెస్ పార్టీ జెండాను పాతాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టేకులపల్లి ప్రాథమిక వ్యవసాయ పరిమితి సంఘం అధ్యక్షులు లక్కినేని సురేందర్,కామేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదు లు, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామారావు పాల్గొన్నారు.

# తెలంగాణ మెడికల్ పీజీ విద్యార్థులకు అన్యాయం

-రాష్ట్ర మెడికల్ పిజీ విద్యార్థులకు న్యాయం చేసి ఆదుకోవాలి

-తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి, -మల్లెంపాటి అప్పారావు:

-తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

జనవరి 30 ఖమ్మం నగరం తెలంగాణ ప్రభుత్వం మెడికల్ పీజీ సీట్లు కేటాయింపులో రాష్ట్రాల కోటా చెల్లదని సుప్రీం కోర్టు నిన్న ఇచ్చిన తీర్పు వలన తెలంగాణ విద్యార్థులు చాలా నష్టపోయే అవకాశం ఉంది. దేశంలో కొన్ని రాష్ట్రాలు కొన్ని అభివృద్ధి పనులు చేసుకున్నవి. అదేవిధముగా చంద్రబాబు సృష్టించిన సంపద మూలంగా తెలంగాణ కు ఆదాయం వస్తుంటే ఆ సొమ్ముతో ఇక్కడ అనేక మెడికల్ కాలేజీలు ఏర్పాటు జరిగినవి. ఇక్కడ సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలలో ఉన్న సీట్లను ఇక్కడ విద్యార్థులకు కాకుండా వేరే రాష్ట్ర విద్యార్థులకు ఎలా




ఇవ్వాలి? గతం లో గోదావరి నీళ్ళు రాకుండా మహారాష్ట్ర అడ్డుకుంటున్నప్పుడు తెలంగాణ లో నీళ్ళు లేక భూములన్నీ ఎడారి లాగా మారే అవకాశం ఉన్నదని చంద్రబాబు బాబ్లి ప్రాజెక్టు దగ్గరకు వెళితే అడ్డుకున్నప్పుడు అప్పుడు లేని రాజ్యాంగ నిబంధనలు ఇప్పుడు ఎక్కడి నుండి వచ్చినవి? సుప్రీం కోర్టులో ఇలాంటి కేసు పెండింగ్ లో ఉన్నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? అసలు రాష్ట్రంలో న్యాయ శాఖ ఉందా లేదా? ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విదేశీ యాత్రలు పనికిరాని ఎన్నికల ప్రచారాలు మానుకుని సుప్రీం కోర్టులో రివిజన్ పిటిషన్ వేసి తెలంగాణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని ఇంకా అవసరమనుకుంటే రాష్ట్రం లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తగు చర్చలు జరిపి పార్లమెంట్ సమావేశం ఏర్పాటుకు కేంద్రాన్ని కోరాలని, తద్వారా ఏ రాష్ట్రంలోని సీట్లు ఆ రాష్ట్ర విద్యార్థులకు చెందే విధముగా రాజ్యాంగ సవరణ జరిపించాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

# నవభారత నిర్మాణానికి మహాత్మా గాంధీ బోధనలే మార్గదర్శకం

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య..

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-



నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆమ్ బజార్ గాంధీ చౌక్ వద్ద వాసవి క్లబ్,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లోనే అందరూ నడవాలన్నారు. గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, నాయకులు మడుగు సాంబమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేందర్, తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-



సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ఎస్ ఓ టు జి ఎం గా పని చేస్తూ ఈ నెల ఉద్యోగ విరమణ పొందుతున్న బొల్లం వెంకటేశ్వర్లు దంపతులను గురువారం జియం కార్యాలయంలో జి.యం. కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్ననలు పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, అధికారుల సంఘం నుండి శివప్రసాద్ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి జి.యాదగిరి, ఇతర జి.యం.ఆఫీసు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం



ఖమ్మం (సూర్య బ్యూరో):

కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 31, జనవరి 2025

# పెండింగ్ జీతాలు విడుదల చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉపాధి హామీ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఎంజి ఎన్ ఆర్ ఈజీఎస్ టేకులపల్లి ఉద్యోగస్తులు టేకులపల్లి ఎంపీడీవో గడదాసు. రవీంద్రరావుకు గురువారం వినతి పత్రం అందజేసారు. ఉపాది హామీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు, పేస్కేల్ అమలు, గత మూడు నెలలుగా పెండింగ్ జీతాల విడుదల తదితర అంశాల నువెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలలలో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ కాలింగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో భారత దేశ జాతిపిత మహాత్మాగాంధీ బాపూజీ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించి నట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కీ సురేందర్ రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం , 6 గ్యారంటీ లను అమలు పరచే విషయంలో ప్రజలను మోసం చేశారని విమర్శించారు.మహాత్మాగాంధీ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి బోడ బాలు ,చీమల సత్యనారాయణ, కుమ్మరి కిరణ్, ఎం.ఫూల్ సింగ్,ఎ. లక్పతి, వి.వెంకన్న, జి.లక్ష్మ నాయక్, బల్లెం సురేష్, ఎం.రవి,కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పలువురు ఘనంగా నివాళు లర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఈదర జగదీశ్వరి, కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ,ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడు గ్రామ సమీపంలో మునగ మొక్కల సాగు.



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోవ్యవసాయ శాఖ, గ్రామీణ ఉపాధి హామి, పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త సహకారంతో బోడు ,మోదుల గూడెం గ్రామ రైతు కేదర్ల. నర్సయ్య 6.00 ఎకరాల లోమునగ సాగుకోసం, మొక్కల నాటే కార్య క్రమంచే పట్టడం జరిగినదని గురువారం వ్యవసాయ అధికారులు తెలిపారు.వృవసాయ సంచాలకులు (ఇల్లందుడి విజిక్) జి. లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్న పూర్ణ, ఎఇపి పి.రమేష్, ఇజిఎస్.టిఎ. శ్యామ్, బోడు సెక్రెటరీ లక్మణ్ లు మాట్లాడారు. మండలంలోని రైతులకు మునగసాగుచేపట్టినట్లయితే ,గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందన్నారు.సన్న, చిన్నకారు రైతులు, ఉపాధి హామి కార్డు ఉన్న రైతులకు, ఈ పథకం క్రింద ఎకరాకు సుమారు రూ 1లక్ష 20వేలు సబ్సిడీ పొందే అవకాశం ఉందని తెలిపారు. నీటి ఆవకాశం వున్న ప్రతిరైతు ఈ అవకాగాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకొరకు సంబంధిత అధికారులను సంప్రదించవలసినదిగా కోరారు.

# నేడే పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఉచిత కళ్యాణమండపం అన్నదాన సత్రం ప్రారంభం





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో భక్తుడు నూతక్కి శ్రీనివాసరావు దంపతులు అమ్మవారి దేవస్థానానికి కళ్యాణమండపం, నిత్య అన్నదాన సత్రం లను అత్యంత ఆధునిక సౌకర్యాలతో కట్టించడం జరిగింది. కళ్యాణ మండపంలో 6 జంటలు ఒకేసారి వేదికలపై వివాహాలు చేసుకునే విధంగా ఏసీ ఫంక్షన్ హాల్ను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో రజనీకుమారి మాట్లాడుతూ అమ్మవారి మీద భక్తితో శ్రీనివాసరావు దంపతులు కళ్యాణమండపం నిత్య అన్నదాన సత్రాలను అన్ని హంగులతో నిర్మించడం జరిగిందని, వారికి దేవస్థానం తరుపున అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాన్నారు. అటువంటి నూతన భవనాలను నేడు ప్రారంభించుకోవడం జరుగుతుందని,నేటి నుండి భక్తులకు కళ్యాణ మండపం అన్నదాన సత్రం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# గాంధీ అహింసా సిద్ధాంతమే దేశప్రజలకు శ్రీరామ రక్ష

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** గాంధీజీ అహింస సిద్ధాంతం ద్వారానే భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చారని, ఆయన సిద్ధాంతాలే దేశ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి సకలజనుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణానికి చెందిన వర్తక సంఘం, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పక్షాలు, హమాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాలనైనా సాధించవచ్చని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి భారతీయుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, బ్యాంకు చారి, కొప్పరపు రాము, పసుమర్తి నాగేశ్వరరావు, కుమార్ సార్, మీసా లింగయ్య, సందు ప్రభాకర్, బెల్లంకొండ వాసుదేవరావు, దోర్నాల సతీష్, సునీల్, పెండ్యాల రాము, ఎస్ వి శేషాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా ఉండాలి

### కాంప్లెక్స్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్,బాణోత్ లక్ష



**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** టేకులపల్లి మండలం వెంకట్య తండా లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టేకులపల్లి కాంప్లెక్స్ సముదాయ సమావేశము హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్,సముదాయ కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలతో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంప్లెక్స్ ఉన్న ప్రతి ఉపాధ్యాయలు నిత్య విద్యార్థిగా ఉండలని,విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని,మండలంలో టేకులపల్లి కాంప్లెక్స్ ముందు వరుసలో వుండే విధంగా కష్టపడలని, సమయపాలన పాటించి మంచి నాణ్యమైన బోధన విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వా చేపట్టే బాలమేల కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించి సృజనాత్మత గల బోధనోపకరణలు తయారు చేయించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం తెలంగాణా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఉపాధ్యాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వెంకయ్య,వెంకట్రం, సుజాత, హతిరామ్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# లెప్రోసిపై విద్యార్థులకు అవగాహన

### ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వెంటనే ఆసుపత్రిలో సంప్రదించండి

### వైద్యులు కనకం తనూజా, వెంకట ప్రకాష్





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** లెప్రోసి కుష్టి వ్యాధి పై చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కనకం తనూజా, వెంకట ప్రకాష్, లు గురువారం మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల్లో కుష్టు వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పర్శ లెప్రోసీ అవేర్నెస్ క్యాంపియన్ 15 రోజుల పాటు కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వచ్చే సామాన్యమైన వ్యాధి అని. కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి, నరాలకు, సోకుతుందన్నారు. కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. కుష్టు వ్యాధికి అత్యంత ప్రభావితం గల ఎమ్.డి.టి బహుళ ఔషధ చికిత్స విధానంతో ఆరు నెలల నుండి 12 నెలల లోపు నయమవుతుందని దీనితో వారు పూర్తిగా సామాజిక జీవితం గడపవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు మచ్చలు, సహజ చర్మపురంగు కంటే తక్కువ లేదా ఎరుపు, రాగి రంగు, కలిగి ఉంటాయి. మచ్చలపై స్పర్శ ఉండదు, నొప్పి ఉండదు, దేహంలో ఏ ప్రదేశంలోనైనా వ్యాధి రావచ్చు అన్నారు.శరీరంపై ఎటువంటి మచ్చలు ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుష్టు వ్యాధి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ, సూపర్వైజర్స్ సుమతి, పూర్ణ, బుజ్జమ్మ, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను వెంటనే ఇవ్వాలి

**ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ అయిన సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను తక్షణమే ఇవ్వాలని,కొత్తగా సీఎం పిఎఫ్ నెంబర్ వచ్చిన వారికి పాస్ బుక్కులను ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.గురువారం కొత్తగూడెం కార్పొరేట్‌లోని సివిల్ డిపార్ట్మెంట్, నర్స్ క్వార్ట్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాల్లో కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సీఎం పిఎఫ్ లో కట్ అయిన డబ్బులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయవలసి ఉన్నదని తెలిపారు. కొంతమంది కాంట్రాక్టర్లు మారిపోయినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో ఎంత డబ్బులు ఉన్నాయో తెలియక కాంట్రాక్ట్ కార్మికులు గందరగోళపడుతున్నారని తెలిపారు.తక్షణమే సింగరేణి అకౌంట్స్ అధికారులు,వివిధ విభాగాల హెచ్ఓడి లు చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ కార్మికులందరికీ అప్డేట్ అయిన సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.చంద్రశేఖర్, నరసింహారావు, వినోద, అనసూర్య, లక్ష్మి, శంకర్,రమణ, అప్పారావు,సంజీవరావు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ నిర్మాణానికి నిధులను వెంటనే విడుదల చేయాలి

**సెంటర్ రైల్వే డి ఆర్ యూసిసి మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ, తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్ లో కొత్తగూడెం కేంద్రంగా నిర్మించే కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు మెయిల్స్ ద్వారా వినతి పత్రాలను పంపినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనాలో రద్దయిన రైళ్లను, కొలహపూర్ ఎక్స్ప్రెస్ రైలును తిరిగి తక్షణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ అధికారులను కోరారు.అదేవిధంగా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం నుండి డోర్నకల్ వరకు డబుల్ ట్రాక్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని, అమృత్ భారత్ నిధుల ద్వారా నిర్మిస్తున్న రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడీకి కొత్తగూడెం నుండి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని భద్రాచలం రామాలయానికి భక్తుల సౌకర్యార్థం రైల్వే లైన్ తో పాటు ప్రత్యేక రైలును నడపాలని కేంద్ర మంత్రులకు, సెంట్రల్ రైల్వే అధికారులను కోరారు.

# చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష



కొత్తగూడెం, చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తి కి జైలు శిక్ష విధిస్తూ మొదటి అదనపు జ్యుడిస్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.సుచరిత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కు చెందిన కంభంపాటి కోటేశ్వరరావు వద్ద 2018 ఏప్రిల్ 22న సన్యాసి బస్తి కి చెందిన కొడాలి నరసింహారావు రూ 5 లక్షలు అప్పుగా తీసుకొని ప్రామిసరి నోటు వ్రాయించి ఇచ్చాడు. డబ్బులు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికిని డబ్బులు ఇవ్వకుండా 2019 ఏప్రిల్ 15న కొడాలి నరసింహారావు తన ఖాతా నుండి చెక్కు రూ 4 లక్షల 50 వేలకు ఇచ్చాడని ఆ చెక్కును ఫిర్యాదు దారుడు తన బ్యాంకు ఐఓబి కొత్తగూడెం బ్రాంచ్లో జమ చేయుటకు వేయగా అట్టి చెక్కు బౌన్స్ అయినదని లాయర్ నోటీసు ఇచ్చినప్పటికిని ఎలాంటి స్పందన లేనందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో ఇద్దరు సాక్షుల విచారణ అనంతరము కొడాలి నరసింహారావు పై నేరం రుజువు కాగా, ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ 5 లక్షల నష్టపరిహారం కోటేశ్వరరావుకు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాదు దారు కంబంపాటి కోటేశ్వరరావు తరఫున న్యాయవాదులు జీ.వీ.ప్రసాద్ జియా హుల్ హస్సన్, సవిత వాదించారు.

# సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జవ్వాది





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల అక్షర సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయులు, మనం దినపత్రిక విలేకరి జవ్వాది మురళీకృష్ణ (మున్నీ) వరుసగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం చర్లలో జరిగిన ప్రెస్ క్లబ్ వార్షిక సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా మురళీకృష్ణను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొడ్డా ప్రభుదాస్, గౌరవ సలహాదారునిగా కోడిరెక్కల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి హరినాగవర్మ, ఉపాధ్యక్షులుగా జి లక్ష్మణ్ కుమార్, గూబ సురేష్, సహ కార్యదర్శులుగా గోగికార్ రాంలక్ష్మణ్, దారిశెట్టి శ్రీనివాస్, కోశాదికారిగా శివరాజుల కిషోర్, మీడియా ఇన్ చార్జ్ గా బి వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా బొబ్బిలిపాటి రవి కిరణ్, చెన్నం మోహన్ రావు, అలవాల సతీష్, కణితి బ్రాణప్రకాష్, నర్సింహారెడ్డి, నాంపల్లి సాగర్, గిడుతూరి రాధిక, తురస చంటి, సునీల్, రాజేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోమారు అధ్యక్ష పదవిని కట్టబెట్టిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు. సభ్యులందరి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు శక్తవంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ కార్యక్రమాల నిర్వహణకు చందాలు వసూలు చేసే ప్రసక్తేలేదని గతంలో మాదిరిగానే సొంత నగదుతో ఖర్చులను భరిద్దామని అన్నారు. కార్యక్రమంలో మచ్చ రాజ, పవన్, శ్రావణ్ పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జాతిపిత,అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయులు మహాత్మా గాంధీజీ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ గాంధీజీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మంగీలాల్ మాట్లాడుతూ అహింసా, గాంధేయ మార్గం, సత్యాగ్రహ దీక్షల ద్వారా భారత దేశ ప్రజలకు స్వాతంత్ర్య అందించిన మహనీయుడు గాంధీజీ అన్నారు. నాటి స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పలుమార్లు జైలు జీవితం గడిపారని, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేశారని, శాంతియుత మార్గంలో తెల్లవారిని ఎదుర్కొని స్వాతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహనీయుల ఆచరణలను ఆదర్శంగా తీసుకుని, వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని మంగీలాల్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు,కొలిపాక వెంకటేశ్వర్లు, రామకృష్ణ నాయుడు,మోదుగు రామకృష్ణ,హలవత్ రఘు, హత్తిరాం, పోతురాజు నాగరాజు, బానోత్ రాంజీ, పోతురాజు నరసింహారావు, మాడుగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అహింస పద్ధతిలోనే గాంధీ దేశానికీ స్వేచ్ఛ కల్పించారు

**గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రభాగంలో నుండి అహింసా సత్యాగ్రహములు ఆయుధములు చేసుకొని అఖండ భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రములు ప్రసాదించిన జాతిపిత యావత్ భారత దేశమునకు బాపు అని పిలవబడే మహాత్మా గాంధీ వర్ధంతిని కొత్తగూడెం త్రీటౌన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ నేతలు గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ రజాక్ కాసుల వెంకట్ , మాజీ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్ పల్లపు లక్ష్మణ్ మోరే రమేష్ సీనియర్ నాయకులు అచ్చ నాగరాజు గౌస్ పాషా వెంకటేశ్వర్లు బాలు నాయక్ శంకర్ నాయక్ వస్య నాయక్ మహేష్ పాల్గొన్నారు.

# దారా నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి ని పురస్కరించుకుని పెద్ద బజార్ (పొట్టి శ్రీరాములు వీధి) లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, సభ్యులు వల్లాల రమణ, పల్లపోతు సాయి ప్రసాద్, కొదుమూరి సురేష్, గునిపాటి సుధాకర్, నరేంద్రుల రిషి కుమార్, కొయ్యాడ శేఖర్, కూర ప్రసాద్, చిట్లూరి సాయి, దొంతుల రాజేశ్వర్ రావు, గాంధీ, అయిత శబరినాథ్, గారినె నర్సింహారావు, చారుగుళ్ల శ్రీమన్నారాయణ, కూరా ప్రసాద్, దారా కిరణ్, వనం ప్రసాద్(కొబ్బరికాయల ప్రసాద్), బిర్రు నర్సింహారావు, గరిని చిన్న, చెల్లా శేఖర్ రావికంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా క్రికెట్ పోటీలకు మణుగూరు వాసి



**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)-** పట్టణంలో సింగరేణి ఏరియా కే సి హెచ్ పి లో కన్వెయర్ ఆపరేటర్ పని చేస్తున్న మాగి వెంకటేశ్వర్లు కోల్ ఇండియా క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారు. గురువారం మణుగూరు పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మణుగూరు ఎక్సెంట్ స్కూల్ అధినేత యూసఫ్, ఖాన్, స్నేహితులు, మణుగూరు క్రికెటర్స్ వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 03 నుండి నాగపూర్ లో జరగబోతున్న క్రికెట్ క్రీడాల్లో మంచిగా రాణించి సింగరేణినికి అదేవిధంగా మణుగూరు కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాగి స్నేహితులు ముజ్జు,సాయి, రజాక్, మధు, అసిఫ్, అమూల్ శ్రీను, సంతోష్, హంజాద్, సారయ్య, బుస్సా, ఆర్మీ విజయ్, నరేష్,లోకేష్, జానీ, క్రీడాభిమానులు పాల్గొన్నారు

## టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు



### దీర్ఘకాలిక దగ్గుతో బాధపడే వారి నుంచి నమూనాలు సేకరణ

### ప్రారంభ దశలో చికిత్స పొందితే టీబీని అరికట్ట వచ్చు

### డాక్టర్ వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని గుండెపుడి సబ్ సెంటర్ పరిధిలోని వినోబా నగర్,వెంగనపాలెం గ్రామాల్లో జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై మండల ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలన కొరకు కేంద్ర ప్రభుత్వం 100 రోజులపాటు టీబీ క్యాంపెయిన్ నిక్షేయ్ శివర్ టీబీ ముక్తభారత్ కార్యక్రమాన్ని నిర్వహించనుందన్నారు.టీబీ వ్యాధి లక్షణాలు,టీబీ ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే విధానం, టీబీ వ్యాధి నిర్ధారణ, మందులు వాడే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రారంభ దశలోనే చికిత్స పొందితే టీబీని అరికట్టవచ్చునని డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు తెలిపారు. దీర్ఘకాలిక దగ్గుతొ బాధపడే వారి వద్ద నుంచి నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ,హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, టీబీ సూపర్వైజర్ రఫెల్, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీవల్లి దంపతులను సన్మానించిన మహిళలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ శ్రీవల్లి, భీమ శ్రీధర్ దంపతులను వార్డు ప్రజలు వారి సేవలను గుర్తు చేస్తూ భీమ శ్రీవల్లి శ్రీధర్ స్వగృహంలో మహిళలు ఘనంగా పూలమాల, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 36 వ. వార్డు ఆర్పి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు మహిళలు పాల్గొన్నారు. వారికి భీమా శ్రీధర్ శ్రీవల్లి దంపతులు పసుపు కుంకుమ,చీర సారెలు, పెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

## కొట్టి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పటానికి వినతి పత్రం అందజేత



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ఈరోజుకి 420 రోజులు అయిన సందర్భంగా ఇప్పటికీ హామీలు నెరవేర్చ నందున హామీలను నెరవేర్చాలని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించి 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా , మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ప్రశాంతి నగర్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, శ్రీకాంత్ నాయక్,మాజీ సర్పంచ్ తాదూరి రజాక్, మెరుపు రమేష్, గోనె సురేష్, మహబూబ్ పాషా, ఎర్రబడి శీను,రసూల్, కోటా రాంబాబు, యమహా నాగబాబు, గడ్డి గుట్ట వెంకటేష్ ,జి. బద్రు, బి.బాలు, పి శివ ,ఎస్ రాము వాంకుడోత్ శీను, కొంపల్లి వెంకన్న, పరిపూర్ణాచారి, లౌడియా పూర్ణ, లౌడియా రామకోటి, రాజవరపు మురళి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే ఇల్లందులో జరుగు మహాసభను జయప్రదం చేయండి :– యాకూబ్ షావలి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టియుసి ఐ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు ఎల్లన్న భవనంలో మహా సభ జరుగుతుందని ఈ మహాసభలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటలకు రూప కల్పన జరుగుతుందన్నారు. ఈ మహాసభ ప్రచారం కోసం గురువారం ఇల్లందు సింగరేణి, జేకె సివిల్ ఆఫీస్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఒక్కొక్కటిగా పేరుకుపోయి ఉన్నాయన్నారు. డ్యూటీకి రాకపోతే ఆఫ్సెంట్ గా పరిగణించాలి, కానీ కార్మికులకు పెనాల్టీలను వేస్తున్నారని ఇది దేశంలో ప్రపంచంలో ఎక్కడ లేదన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సింగరేణిలో ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెరగకుండా కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు. కార్మికులకు పండగ,జాతీయ పండుగ, సెలవులు కూడా లేవని యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. ఇట్లాంటి సమయంలో ఈ మహాసభ జరుపుకుంటున్నామని ఈ మహాసభను జయప్రదం చేయాల్సిందిగా ఇల్లందులో ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు విజయ రాజేశ్వరి, సైదా మంజు ఫాతిమా ప్రణయ్, జగదీష్ తరుణ్ చారి, బాబురావు, దుర్గా లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఎస్,పీసీ ఫిట్ కార్యదర్శిగా దాట్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక






**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా ఎస్ అండ్ పిసి నూతన ఫిట్ కమిటీని స్థానిక యూనియన్ కార్యాలయం విఠల్రావు భవన్ లో గురువారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. వారి సమక్షంలో 12 మంది తో ఎస్ అండ్ పిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎస్ అండ్ పిసి నూతన ఫిట్ కార్యదర్శిగా దాట్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు పిట్ సహాయ కార్యదర్శులుగా ఎస్కే హుస్సేన్,తిరుపతి, ఎస్ రవిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ కార్మికుల సమస్యలపై వారి సంక్షేమంపై నిత్యం స్పందించాలని బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. సమావేశంలో ఎస్ అండ్ పిసి ఆర్గనైజర్లను,కార్యదర్శులను షిఫ్ట్ ఇన్చార్జిలను గౌరవ సలహాదారులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి బ్రాంచ్ నాయకత్వం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సివిల్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి విజయరాజ్,టీ కామరాజు, రామస్వామి, నజీరుద్దీన్, పాపారావు, సురేష్, గౌతమ్ కుమార్, ఎస్ రవి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, జగదీష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్తృతపరచాలి

### సీనియర్ లయన్ , కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్రావు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** లయన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్తృతపరచాలని సీనియర్ లయన్ , కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్రావు పేర్కొన్నారు.గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం జనరల్ బాడీ సమావేశం కొత్తగూడెం క్లబ్ లో క్లబ్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా లయన్ కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు పాల్గొని ప్రసంగించారు. రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలు విసతృపరచాలని ముఖ్యంగా లయన్స క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు తీర్మానం చేసుకున్నారు. అనంతరం నూతనంగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన లయన్ కోనేరు పూర్ణచంద్రరావుని లయన్స క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సమస్త సభ్యులు మాట్లాడుతూ గతంలో లాగానే కొత్తగూడెం క్లబ్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కవిత పోటీలు ,రచనలు, బాలోత్సవ్ కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించాలని కోరారు.ఈ సమావేశం లో జోన్ చైర్మన్ మన్నెం జవహర్ రెడ్డి , యం వి చౌదరి, కార్యదర్శి లగడపాటి రమేష్,కోశాధికారి చెరుకు శ్రీనివాస్ , పల్లపోతు వాసు ,మొరిశెట్టి మొహన్ రావు , ఆముదాల వేంకట నర్సయ్య , కలవల చంద్రశేఖర్ , కూర శ్రీధర్ , కోనేరు నాగేశ్వరరావు, శ్రీధర్ రావు , దామోదర దాస్ , బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భవన్‌లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించిన మహనీయులందరి త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ ప్రగతిన సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ

### కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పి సతీష్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మిక హక్కులు అమలు చేయాలని నేడు ఇల్లందులో జరిగే సింగరే ప్రగశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ పి ఎస్ సి డబ్ల్యూ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ రైటర్ బస్తి నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ప్రదర్శన జరిగిందని ఉద్దేశించి రీజియన్ అధ్యక్షుడు పెద్ద బోయిన సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని వేతన సవరణ చేయాలని సీఎం లెక్కలు జమా ఖర్చుల వివరాలు చెప్పాలని సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని తదిత డిమాండ్ల పరిష్కారం కొరకై ప్రగశీల సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెండో రాష్ట్ర మహాసభ జరుగుతుందని రాష్ట్ర మహా సభకుకార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారిని పేర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతాము హామీ ఇచ్చారని ఈనాటికి అమలు చేయలేదని సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీల అమలు చేయకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన




కార్యక్రమాలు చేస్తామని సందర్భంగా హెచ్చరించారు. దశాబ్ద కాలానికి పైగా సింగరేణిలో పెర్మనెంట్ కార్మికులతో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఒకే కుటుంబం ఒకే గమ్యం చెప్పుకుంటూ 150 సంవత్సరాలు చరిత్ర ఉందని చెబుతున్నటువంటి సింగరేణి యాజమాన్యం సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాల పట్ల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు జిల్లా నాయకులు రాజశేఖర్, కార్మిక నాయకులు రాజేశ్వరి శాంత నరసింహ రమణ. పోశం. నాగలక్ష్మి. మరియా, నాగమ్మ. శిరీష, చంద్రకళ, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ ప్రమాణ స్వీకారోత్సవం







### అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేసిన సంకురాత్రి సతీష్

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ వెల్ఫర్ అసోసియేషన్ 3వ మహాసభ ప్రమాణ స్వీకార మహొత్సవం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా సంకురాత్రి సతీష్ ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా కేశిబోయిన వీరాంజనేయులు, కోశాధికారిగా బంగం ఆంజనేయ ప్రసాద్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మాజీఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,





కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవులు, సుంకవల్లి వీరభద్రం, టిడిపి నాయకులు కాట్రం స్వామిదొర, తహశీల్దార్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ వెల్ఫర్ అసోసియేషన్ ఏర్పడి 4.సంవత్సరం పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరియు మహాసభలో ప్రమాణ స్వీకార చేయనున్న వారికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలి

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడచినా వారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కనకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే మంచి బుద్దిని మహాత్మాగాంధీ ప్రసాదించాలని కోరుతున్నామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని,డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, 6 గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన హామీలను అమలు చేసే బుద్ధి వారికి ఇవ్వాలని మహాత్మా గాంధీకి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ వి పాల్వంచ అధ్యక్షుడు జూపల్లి దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు కొత్తచెరువు హర్షవర్ధన్, మారుమూళ్ళ కిరణ్, కొట్టే రాఘవేంద్ర, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి పటేల్, కాలేరు అఖిల్ మహర్షి, రంజిత్, ప్రసాద్, మైవాలి పండు, రాకేష్, శ్రీను, రామారావు, చందు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో మహాత్మగాంధీ వర్థంతి కార్యక్రమం



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్) -** మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గల గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించినారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మన జాతిపిత అని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం అహింస అతని ఆయుధాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, వాసవిదేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, యుఎస్ ప్రకాషరావు, భోగవల్లి రాంబాబు, సత్యవరపు బాలగంగాధర్, సమయమంతుల మోహనగంగాధర్, కుమార్ రాజ, రామ్‌మోహన్‌రావు, పట్టణ అధ్యక్షులు జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్త, జల్లిపల్లి దేవరాజ్, సత్యవరపు సంపూర్ణ, తాత శ్రీనివాసరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు పద్మ దంపతులను సన్మానించిన బీసీ నాయకులు, మాజీ ఎంపీటీసీ



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-** బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ దంపతులను బీసీ నాయకులు, మాజీ ఎంపీటీసీ లు గురువారం శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మహిళ అయినా కానీ మగవారి కంటే కూడ ఎక్కువగా ఎంతో కష్టపడి ఎన్నో అవార్డులను సాధించి 25 సంవత్సరాల నుండి రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల మన్ననలతో ఎంపీటీసీ గా ఎన్నో సార్లు గెలిచారని కొనియాడారు. సాయం అని వచ్చిన వారికి తనకు తోచినంత లో ఎంతో కొంత సాయం చేస్తూ ప్రతి ఒక్క నాయకుడితో షబాస్ అనిపించుకొన్న టైగర్ మహిళా శిరోమణి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న అవార్డు గ్రహీత మా ఆడబిడ్డ దంపతులను తాము సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ యాదవ్ సంఘ అధ్యక్షుడు మార్గం అంకయ్య యాదవ్ సంఘ నాయకుడు జక్కుల బ్రహ్మయ్య జక్కుల వెంకటనారాయణ, పోతురాజు, పవన్ ,జగదీష్, గురవయ్య ,ప్రశాంత్ ,బావ్ సింగ్, వాసు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రధాన కార్యాలయం లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.శ్రీనివాస రావు, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ భారత హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఏడాది జనవరి 30 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సంధర్భముగా భారతదేశ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి గౌరవార్ధం ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నాం అని, అలాగే మనం ఆ మహనీయుల త్యాగాలను ఎప్పుడు స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన వారి జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో కార్పోరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం

## - అందజేసిన మండల పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కాంగ్రెస్ ప్రభుత్వము నేటికీ 420 రోజులు గడిచిన సందర్భంగా వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తూ సత్తుపల్లి పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుచుకొని స్వరాష్ట్రాన్ని సాధించి ఆయన ఆశయాలకు స్ఫూర్తిగా గత పదేళ్ల కేసిఆర్ పరిపాలనలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో విప్లవాత్మకమైన పథకాల కోసం శ్రీకారం చుట్టి,తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా మార్చి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి గా చేసిన ఘనత కేసీఆర్ ది అని దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలో రేవంత్ సర్కార్ వరుస వెన్నుపోట్లు పొడుస్తుందని, రైతు భరోసా కింద 15000 ఇస్తామని నమ్మబలికి ఏడాది గడిచిన చివరకు రూ.6000 ఇస్తున్నారని వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులు మళ్లీ అప్పులపాలు చేశారని, ఎరువులు విత్తనాలు కోసం మళ్లీ క్యూ లైన్లు, కరెంటు కోతలు,వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు ,ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు 420 రోజులు ఎదురైన చేదు అనుభవాల ఓవైపు,రుణమాఫీ మోసం మరోవైపు,పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికీ 410 మంది పైగా రైతు మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైంది.మరోవైపు నేతన్నలకు ఇచ్చిన హామీలు కూడ నెరవేర్చలేదని చేనేత బతుకులు చితికిపోయాయని తెలిపారు..మహిళలకు 2500 ఇస్తామన్నారని, కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంలో ఆడబిడ్డలు రగిలిపోతున్నారని, వృద్ధులు వితంతువు పింఛన్లు రూ.4000 పెంచుతామని నమ్మబలికి అధికారంలోకి వచ్చారని, ఈ సంక్షేమ పథకాల ఇప్పటి వరకు ఉలుకు పలుకులేని లేదని సర్కార్ పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేసారని చివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకొని నీచ రాజకీయాలకు తెరదీశారని యువత భవిత అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపం చేశారని తెలియజేస్తూ ఈ అసమర్థ ప్రభుత్వము కళ్ళు తెరిపించి ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించి, ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించి ఈ అసమర్ధ ముఖ్యమంత్రి జ్ఞానోదయం కలిగించమని మహాత్మా గాంధీకి వినతిపత్రం రూపంలో బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా,మాజీ జెడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, అంకం రాజు,మండల ముఖ్య నాయకులు దొడ్డా శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మోదుగు పుల్లారావు, కాల్నేని వెంకటేశ్వరావు, చాంద్ భాషా, అద్దంకి అనిల్, గంద్ర రఘు, మారుతి సూరిబాబు,మేకల నరసింహారావు, నరకుళ్ళ శ్రీనివాసరావు ,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మిద్దె శ్రీను, గాదె సురేష్ ,వెదుళ్ళ నాగు,దావూద్ , విజయ్, రాంబాబు, చేపల వెంకటేశ్వరావు, చంటి, పురుషోత్తపురావు, రాము, మందపాటి సూర్య ప్రకాష్ రెడ్డి, నాగార్జున చారి, తదితరులున్నారు

# “లక్ష డప్పులు” వెయ్యి “గొంతులు” ప్రచార కళా రథం

## - ఎమ్మార్పీఎస్ మహాసభను జయప్రదం చేయాలి, - ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలిగిపోగు పిలుపు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 7 తారీఖు హైదరాబాద్ లో జరిగే “వేల గొంతులు” “లక్ష డప్పులు” ఎమ్మార్పీఎస్ మహాసభకు నియోజకవర్గం నుండి మాదిగ సోదరులు భారీగా తరలి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలిక పోగు వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుతో కొలిక పోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష డబ్బులు, వేయి గొంతుకలు అనే నినాదంతో ప్రచార కళా రథాన్ని పెనుబల్లి మండలంలోని రామచంద్ర రావు బంజర్ గ్రామం నుండి ప్రారంభించారు. ఉప్పల చిలక, లింగగూడెం, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల, గుట్టపాడు, ముత్తగూడెం, మరలకుంట, కేఎం బంజర, పాత కుప్పెనకుంట్ల, కుంద్రుపాడు, లంక సాగర్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ప్రచార రథం పర్యటించింది. ప్రచార రథం గ్రామాల్లో పర్యటించి దారెల్లి వెంకటేశ్వరావు, రాము, రాజు కళాబృందాలచే మాదిగ సోదరులను చైతన్య పరిచే విధంగా కళాత్మక ప్రదర్శనలు, దండోరా పాటలతో గురుర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలికపోగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలకు లక్ష డప్పులు - వెయ్యి గుంతులు కార్యక్రమంతో హైదరాబాదులో మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పెనుబల్లి మండలం నుండి ప్రతి ఒక్క మాదిగ సోదరుడు హైదరాబాద్ సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరిచి ఎస్సీ వర్గీకరణ అమలకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద నూతన వధువు అనితకుచేయూత గుత్తా వెంకటేశ్వర్లు



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 30 ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామం మాజీ ఉపసర్పంచి గుత్తా వెంకటేశ్వర్లు, చంద్రమ్మలు ఇటీవల కాలంలో మరణించిన జిల్లా బిక్షం కుటుంబానికి వారి కుమార్తె అనిత వివాహానికి ఆర్థిక భారం పడకుండా మానవత్వంతో సాంప్రదాయంగా పుస్తె మెట్టెలు, నూతన వస్త్రములు తల్లి అయిన జిల్లా నాగమణికి అందించి నూతన వధువును ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మానవత్వం చాటుకున్న గుత్తా వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాళంగి వీరబాబు, పోతురాజు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే జానీ, పోతురాజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలు

## -నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గురువారం జాతి పిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి.అధ్యక్షులు కొత్తా సీతారాములు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ..గాంధీ సిద్ధాంతం నేటికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేతి కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పింది మహాత్మ గాంధీ అని కొనియాడారు. అనంతరం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి వందేమాతర గీతం ఆలపించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి.పి.సి.సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓ.బి.సి.సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ, జిల్లా మహిళా, కిసాన్, మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డా అశోక్,మద్దినేని రమేష్,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓ.బి.సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి.వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి పాషా, వాసిం భాయ్, రజి భాయ్, మహమూద్, సంపటం నరసింహారావు, భూక్యా సురేష్ నాయక్, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మి,ఊరకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, గడ్డం వెంకటయ్య, సుకారపు వేంకటేశ్వరరావు, తూములూరి లక్ష్మీనరసింహారావు, పాషా, బచ్చలికూర నాగరాజు, బండి నాగేశ్వరరావు, పేరం యశ్వంత్, ముజాహిద్, ఇబ్రహీం, పాషా, కిలారి వెంకటరమణ, ఏలూరి రవికుమార్,సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు జరుగు ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య సభను జయప్రదం చేయండి

## -పోస్టర్‌ను ఆవిష్కరించిన లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
జనవరి 30 ఖమ్మం నగరం ఈ నెల 31న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ సభకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ను ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య కమిటీ సభ్యులు కలసి ఆహ్వానించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ సమాఖ్య సభ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య సామాజిక చైతన్యంతో ప్రగతిశీల భావాలతో భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు కమిటీ సభ్యులు కృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ రేపు జరగబోయే సభను జయప్రదం చేయాలని కోరారు.



# మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

## -నగరపాలక సంస్థ ముందు ధర్నా నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ ధరలు పెరిగిపోతున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదని దీనివల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇవ్వరాదని 2016 లోని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దీన్ని అమలు చేయటంలో రాష్ట్ర పాలకులు విఫలమయ్యారని వారు ఆరోపించారు. పట్టణాలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు రక్షణ పరికరాలు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఈఎస్ఐ హాస్పిటల్ సమగ్రంగా మందులు అందడం లేదని ఈఎస్ఐ హాస్పిటల్ లైన్ దగ్గర ప్రైవేట్ వారికి అనుసంధానం చేయకపోవడం ఈఎస్ఐ కట్ అవుతున్న డబ్బులు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని కావున వెంటనే మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు అలాగే పట్టణ జనాభా పెరుగుతున్న




దృష్ట్యా కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని వారి డిమాండ్ చేశారు. రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని కమిషనర్ ని కోరారు వేతనాల చెల్లింపు చట్టప్రకారం ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని వేతనాలు ఆలస్యం అవ్వడం చట్ట వ్యతిరేకమని కావున ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని వారు కోరారు మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కూడా వారికి కూడా ఇవ్వాలని వాడు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నగర్ నాయకులు బి రమేష్ తెలంగాణ మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య నారాయణ పార్ధు గడ్డం ఎంకన్న యుగంధర్ దేవా సావిత్రి కృష్ణ నందిని కుమారి స్వప్న వీరబాబు చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జే ఐ హెచ్ నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జేఐహెచ్ ) నాయకులు గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో పాటు ఇతర జిల్లా ఉన్నత అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) గత 75 సంవత్సరాలుగా మన దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది. జెఐహెచ్ పేదలు, నిరుపేదలకు సహాయం చేయడం, విధవరాలుకు ఆర్థిక సహాయం అందించడం, అనాథలు నిరుపేద పిల్లలకు విద్యా సహాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ కు వివరించారు. జే ఐ హెచ్ తరపున ప్రచురితమవుతున్న గీటురాయి , రెడియన్స్ పత్రికలతో పాటు సంస్థ డైరీలను అందజేశారు. ఇటీవల ఖమ్మం మున్నేరు వరద బాధితులకు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ వారి మాటలను సావధానంగా విని , అభినందనలు ప్రకటిస్తూ కూడా ఇదే విధమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండాలని ఆకాంక్షించారు. అనంతరం జెఐహెచ్ నాయకులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి



మహమ్మద్ అబ్దుల్ గౌస్ ను కలుసుకున్నారు. ఆయనకు కూడా డైరీ , గీటురాయి , రెడియన్స్ అందజేసి , జే ఐ హెచ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను తెలిపారు. తదనంతరం డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ బి . పూర్ణాదర్ ను కలుసుకొని ఆయనకు కూడా డైరీ, గీటురాయి, రెడియన్స్ పత్రికలను అందజేసి , తాము చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా , మాజీ జిల్లా అధ్యక్షుడు అబ్రార్ అలీ , ఖిల్లా అధ్యక్షుడు అబ్దుల్ మలిక్ , నాయకులు ఎజాస్ , మోయినోద్దీన్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

## -నగరపాలక సంస్థ ముందు ధర్నా నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ ధరలు పెరిగిపోతున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదని దీనివల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇవ్వరాదని 2016 లోని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దీన్ని అమలు చేయటంలో రాష్ట్ర పాలకులు విఫలమయ్యారని వారు ఆరోపించారు. పట్టణాలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు రక్షణ పరికరాలు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఈఎస్ఐ హాస్పిటల్ సమగ్రంగా మందులు అందడం లేదని ఈఎస్ఐ హాస్పిటల్ లైన్ దగ్గర ప్రైవేట్ వారికి అనుసంధానం చేయకపోవడం ఈఎస్ఐ కట్ అవుతున్న డబ్బులు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని కావున వెంటనే మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు అలాగే పట్టణ జనాభా పెరుగుతున్న దృష్ట్యా కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని వారి డిమాండ్ చేశారు. రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని కమిషనర్ ని కోరారు వేతనాల చెల్లింపు చట్టప్రకారం ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని వేతనాలు ఆలస్యం అవ్వడం చట్ట వ్యతిరేకమని కావున ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని వారు కోరారు మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కూడా వారికి కూడా ఇవ్వాలని వాడు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నగర్ నాయకులు బి రమేష్ తెలంగాణ మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య నారాయణ పార్ధు గడ్డం ఎంకన్న యుగంధర్ దేవా సావిత్రి కృష్ణ నందిని కుమారి స్వప్న వీరబాబు చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పలుక కార్యక్రమాల్లో తుమ్మల యుగంధర్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు నూతనంగా నియమితమైన ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ యువజన నాయకులు తుమ్మల యుగంధర్ ని గురువారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు శ్రీ సిటీ చైర్మన్ గరికిపాటి వెంకటరావు వి.ఏ డ డెవలపర్స్ చైర్మన్ గరికపాటి ఆంజనేయ ప్రసాద్ మాతృమూర్తి గరికపాటి వెంకట రత్నమ్మ దశదిన కర్మలో నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం నందు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల దగ్గర నుండి వినతులను స్వీకరించారు.



# అల్లీపురంలో ఇంటి నెంబర్ల కోసం స్పెషల్ డ్రైవ్





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

అల్లీపురం రైతు వేదిక నందు ఇంటి నెంబర్లు పన్ను లేని వారి కోసం ఖమ్మం నగరపాలక రెవెన్యూ ఆఫీసర్ రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శిబిరం గురువారం ఏర్పాటు చేయడం జరిగినది. ఇంటి నెంబర్ కోసం. 220డబుల్ అసెస్మెంట్ .9పంపు పన్ను కోసం .3దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. వీటిపై కమిషనర్ క్షేత్రస్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని రెగ్యులర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఐడి కార్డ్స్ ఇవ్వడం కోసం ఉద్యోగులందరి సమాచారం సేకరించి ఫోటోలు తీయడం ప్రారంభించారు. మాస్ శానిటేషన్ లో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి రాపర్తి నగర్, కరుణ గిరి బ్రిడ్జి మయూరి సెంటర్ బ్రిడ్జ్ లను డివిజన్ కి ఇద్దరు ఎంప్లాయిస్ చొప్పున తీసుకొని శుభ్రం చేయించారు.

# కల్లూరులో గాంధీజీ విగ్రహానికి వినత పత్రం అందిస్తున్న మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు

## – బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**

**జనవరి 30 :**





ప్రస్తుత అధికార పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వెంతుపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఓ మహాత్మా ఈ అసమర్థత ప్రభుత్వం కళ్లు తెరిపించు ఈ ముఖ్యమంత్రి కి జ్ఞానోదయం కలిగించు అంటూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ నేతలు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ పెడకంటి రామకృష్ణ లక్కినేని రఘు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతిపితకు.. ఘన నివాళి..

- మండలం అంతట గాంధీ 77వ వర్ధంతి
- ప్రతి భారతీయుని గుండెల్లో గాంధీ స్థానం పదిలం
- బాపూజీ బాటలో పయనిద్దాం
- వాసవి క్లబ్ మండలాధ్యక్షుడు నకిరకంటి జనార్ధన్

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం వాసవి క్లబ్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాసవి క్లబ్ మండలాధ్యక్షుడు నకిరకంటి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మా గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నకిరకంటి జనార్ధన్, బోనగిరి రాజేంద్రప్రసాద్,రీజియన్ సెక్రటరీ ఓరుగంటి జనార్ధన్, కోశాధికారి బొరిశెట్టి పూర్ణచంద్రరావు, కార్యదర్శి గుడిపాటి రామ్మూర్తి, జిల్లా ఆఫీసర్ అర్వపల్లి రామకృష్ణ, ఓలేటి కోటేశ్వరరావు, తప్పీ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుడిపాటి నాగేశ్వరరావు, దేవరశెట్టి నరసింహారావు, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# అధికారులకు సీపీఎస్ ఈయూ కాలమాని అందజేత

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:

టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ,ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,సబ్ రిజిస్ట్రార్ ఎం.పద్మ, ఎంఈఓ రాయల వీరస్వామికి సీపీఎస్ యూనియన్ కాలమానిని జిల్లా బాధ్యులు గురువారం వారి కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధానం అనేది సీపీఎస్ ఉద్యోగులకు ఉరిలాంటిదన్నారు.పాతపెన్షన్ విధానంలో ఉద్యోగి పదవీ విరమణ చేసిన అనంతరం ఉద్యోగి జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు వందశాతం తిరిగి ఇచ్చేస్తారని,సీపీఎస్ విధానంలో అరవై శాతం ఇస్తారని,కానీ యూపీఎస్ విధానంలో మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకుంటూ మొండిచేయి చూపిస్తుందని ఆరోపించారు.దీనిలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూపీఎస్ గెజిట్ నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ కల్పించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని,ఉద్యోగికి పెన్షన్ అనేది డిమాండ్ గా మార్చడం బాధాకరమన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ పునరుద్ధరణ చేయాలనే ఆకాంక్షను వారు వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.బంగారయ్య,మండల బాధ్యులు మదనాచారి,నాగేంద్రబాబు, సందీప్ ,జి. మధు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వైరాలో మంత్రి పొంగులేటి పర్యటన

- స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పలు కుటుంబాలకు పరామర్శ



ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటన కొనసాగుతుందని తెలిపారు. వైరా పట్టణంలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు కుటుంబాన్ని, వైరా మండలంలోని విప్పలమడకలో రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గరికపాడులో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేళ్లూరి విజయరావును పరామర్శిస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రత్యేక ఉచిత వైద్య శిబిరమును నిర్వహించిన సింగరేణి సంస్థ

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-



కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ బాలాజీ ,కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ని కలిసి విద్యార్థులు అనారోగ్యం ద్వారా గైర్హాజరవుతున్నారని తమ పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. అందుకు సానుకూలంగా స్పందించిన జిఎం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత తో మాట్లాడి గురువారం న సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సంబంధిత వైద్యులతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి అనారోగ్య రుగ్మతలను వైద్యులకు చెప్పి వాటి నివారణకు తగిన సూచనలను, సలహాలను వైద్యుల ద్వారా తెలుసుకోవాలని అలాగే వాటికి సంబంధించిన మెడిసిన్ కూడా వైద్యులు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ బాలాజీమాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరిన అభ్యర్థనను మన్నించి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిఎం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ వైద్య శిబిరంలో ద్వారా దాదాపు 120 మంది విద్యార్థులు ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలియజేశారు. ఈ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహణ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవరావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెంట్ ఎం. పరశురాములు, డెర్మోటాలజిస్ట్ డాక్టర్.శ్రీకాంత్, హెల్త్ ఆఫీసర్ డి.లలిత, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఎండి రజాక్, కొత్తగూడెం సింగరేణి నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ రేణుక, నర్సింగ్ స్టూడెంట్స్, మెడికల్ సిబ్బంధి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిడిసి ఛైర్మన్ వైఎస్ఆర్‌ను సన్మానించిన జర్నలిస్టులు

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:



సిడిసి (చెరుకు అభివృద్ధి మండలి)ఛైర్మన్ గా నియామకమైన యరబోలు సూర్యనారాయణ రెడ్డి(వైఎస్ఆర్)ని జర్నలిస్టుల బృందం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలోని వైఎస్ఆర్ స్వగృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మట్టె దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిడిసి ఛైర్మన్ గా నియమించడం అభినందనీయం అన్నారు .పార్టీలకతీతంగా నిత్యం ప్రజల్లో ఉండే వైఎస్ఆర్ భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఇరుగు శ్రీను,గోవింద వెంకట్,కొమ్ము ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాటం మరువలేనిదని, మనిషి తలుచుకుంటే చేయలేనిదంటూ ఏది లేదని, మహాత్ముడు అదే చేసి చూపించారని కొనియాడారు. ఆయన బాటలో పయనిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, ఐతగాని వెంకన్న, ఐతగాని సత్యనారాయణ, అంబాల రామనాధం, అంబాల నాగేశ్వరరావు నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, గ్రామస్థులు అంబాల సత్యనారాయణ, గోపి నాగేశ్వరరావు, గోపి వెంకన్న, ముద్రబోయిన వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జటంగి వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐ ఎఫ్ టి యు నాయకులు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).



అనారోగ్యంతో మృతి చెందిన పోలారం గ్రామానికి చెందిన తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జటంగి వెంకన్న(జేకే ) కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జే. సీతారామయ్య,రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామేల్, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు,జిల్లా నాయకులు పందిర్లపల్లి వీరన్న, నాయకులు భీముడు,లింగమ్మ, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు జ్ఞానోదయం కలిగించు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం నాడు.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తవుతుంది కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ వరకు హామీలు అమలు చేయలేదు. అందుకు నిరసనగా జనవరి 30న అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేయమని మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం ఖమ్మం నియోజకవర్గం నగర %దీ=సా% పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళు లర్పించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నగర %దీ=సా% పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్,జె,సి కృష్ణ, మీడియాతో మాట్లాడుతూ...గాంధీ గారి అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి వారి ఆశయాలు స్ఫూర్తిగా, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాం. సబ్బండ వర్గాల సంక్షేమ లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాము. నేడు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటుంది మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలతో కాలం వెళ్లదీస్తున్నారు. మీ అబద్ధపు హామీలు నమ్మిన ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో రోజుకు రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. ఇక రైతుల విషయానికొస్తే రైతు భరోసా కు 15000 రైతు కూలీలకు ?12,000 ఇప్పుడు రైతు భరోసా 12000 అంటూ ఒకసారి సంక్రాంతి మరోసారి జనవరి 26 ఇస్తామని ఇప్పుడు మళ్లీ మార్చి 31 అంటున్నారు. రైతు కూలీలకు 12,000 అన్నది పెద్ద బూటకం అప్పుడు రైతుబంధు 10000 బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజుల గడుస్తున్న రైతు భరోసా ఇవ్వలేదు. రైతుబంధు సంవత్సరానికి రెండు విడతలుగా క్రమం తప్పకుండా ఎకరాకు పదివేలు చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లో జమ చేసిన ఘనత మా కేసీఆర్ ప్రభుత్వానిది. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీల వైఫల్యాలను ఎండ కట్టాలి 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతు కోసిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు అవే కన్నీళ్ళలో చిక్కుకొని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కార్కు 420 హామీలు అమలు చేసే బుద్ధినివ్వాలని మిమ్మల్ని స్వయంగా ప్రార్థిస్తున్నాం బాపు అంటూ వారికి వినతి ఇవ్వటం జరిగింది. తప్పకుండా ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చేంతవరకు ఈ ప్రభుత్వం వెంట నిత్యం పడుతూనే ఉంటామని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజల మద్దతుతో ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్SK మక్బుల్, స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, బొమ్మెర రామ్మూర్తి, కార్పొరేటర్ బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, భోజట్ల రామ్మోహన్, డోన్ వాన్ రవి, మాజీ కౌన్సిలర్లు కొప్పెర నరసింహారావు, దడాల రఘు, మూడో పట్టణ యూత్ కన్వీనర్ మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి షకీన, రెండో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్,రెండో పట్టణ యూత్ కన్వీనర్ బలుసు మురలీకృష్ణ, ఉద్యమకారుడు బురాన్, షేక్ ఉస్మాన్, తోడేటి లింగరాజు, మేరీ, పిల్లుట్ల కృష్ణ, బాసెట్టి ఫణి కృష్ణ, దండుగుల రాంబాబు,నారమళ్ళ వెంకన్న, నన్నే,నారపోగు వెంకటేష్, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, నాగరాజు, కూచిపూడి కిషోర్, నామవరపు సతీష్, దేవరకొండ నాగేశ్వరావు,ఊర్మిళ రంగరాజు, మాదవి,ఆలకుంట్ల రవి ,ఎల్లయ్య ,బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రైతుల ఖాతాలో జమ

### -సీఎం రేవంత్, మంత్రి తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 30 రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామ ంలో రైతు భరోసా రైతుల ఖాతాలో జమైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మున్ని నాగేశ్వరావు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో జమైనా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# దివ్యాంగులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

### -మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దివ్యాంగులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. కోదుమూరి ఫ్యామిలీ సవా మీ సేవ సంస్థ వారి ఆర్థిక సహకారంతో ఎనేబుల్ ఇండియా ఎస్ఆర్డీఎస్, టీడీజేఏసీ వారి ఆధ్వర్యంలో కిరాణషాపులు మంజూరు చేశారు. నేలకొండపల్లి లో లక్కం నాగేశ్వరీ, చెరువుమాధారం లో గూటి లక్ష్మి లకు చెందిన షాపులను గురువారం మార్కెట్ కమిటి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దివ్యాంగుల కోసం సంస్థ ఇస్తున్న చేయూత అభినందనీయం అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో స్వయం కృషితో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో దూసుకెళ్తున్న దివ్యాంగులను అభినందించారు. వాసవి క్లబ్ ప్రతినిదులు పాల్గొని వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జెఎసి చైర్మన్ పి.వీ. చలమయ్య, వాసవి భవన్ ప్రతినిధులు మాటూరి సుబ్రహ్మణ్యం,దోసపాటి శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేపల్లి రవి, లక్కుం ఏడుకొండలు, దివ్యాంగుల సంఘం నాయకులు భాస్కరరావు, రామకృష్ణ, లక్ష్మీ, హుస్సేన్, నాగేశ్వరరావు,నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలపురంలో తాగునీటి కోసం ఆందోళన

### -పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రెండేళ్లగా తాగునీటి కోసం ఎదురుచూస్తున్నామని...అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆందోళన నిర్వహించారు. మండల పరిధి లోని తిరుమలాపురం తండా పంచాయతీలో ఓ ప్రాంతం కు చెందిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయటం లేదని...గురువారం మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి సురేష్ కార్యాలయం వద్ద కు చేరుకోగా మహిళలు చుట్టుముట్టి నిలదీశారు. ఆరుపులు,కేకలతో ఆందోళన చేపట్టారు.నీళ్ల కోసం ఊరంతా వెతికి తీసుకోవాల్సి వస్తుందని.. అగ్రహాం వ్యక్తం చేశారు. గ్రామంలో కొంతమంది పంచాయతీ వాటర్ ను మోటార్లు ద్వారా ట్యాంక్లకు ఎక్కిస్తున్నారని ఫిర్యాదు చేశారు.మరి కొంత మంది పెద్ద పైపులు వేసుకోవటం వలన తమ ప్రాంతం కు నీళ్లు రావడంలేదని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన పెద్ద పైపులను మరియు మోటార్ల ద్వారా నీటిని తీసుకుంటున్న వారి మోటర్ తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆందోళనకారులతో మాట్లాడుతూ... గేటు వాల్ వేస్తున్నప్పటికీ పగిలిపోతుందని తెలిపారు. రెండు రోజుల్లో తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని... అదేవిధంగా మోటర్లు పెద్ద పైపులను తొలగిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు కమదన ప్రవీణ్,బాధితులు తేజావత్ అరుణ,లినిమా,దేవల, ఉపేందర్,సాయి,బద్రు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పై కేంద్ర మంత్రి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

### -పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ నాగరాజు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజ కవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. .కేంద్ర మంత్రిగా ఉండి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.పద్మ శ్రీ అవార్డులు బీజేపీ సొంతం కాదని మంత్రి తెలుసుకోవాలని అన్నారు.గద్దర్ పై బీజేపీ నేతలు అలా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. సమాజంలో మార్పు కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు.గద్దర్ పై మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ అధిష్టానం కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు బోయిన వేణు. జెరిపోతుల సత్యనారాయణ,కడియల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



గురువారం రఘునాథపాలెంలో ట్రాన్సిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమిని కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 141 బెటాలియన్ సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్ నితీష్ ఠాకూర్ కు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు ఉన్నారు.

---



ట్రాన్సిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమిని కేటాయిస్తూ జారీచేసిన ఉత్తర్వులు కాపీని కమాండెంట్ నితీష్ ఠాగూర్ కు అందజేసిన జిల్లా కలెక్టర్